గాలిదుమారం

—శ్రీ అంగర వెంకట సత్యనారాయణరావు

సూర్యోదయం సుమారు పదిగంటలయింది. పశువులాస్పత్రి మీదుగా బజారికిపోయే కందకం రోడ్డుమీద జనం పల్చగా నడుస్తూన్నారు. వారానికి కాలసిన దినములు సంతలో కొనుక్కోవేందుకు చుట్టుపట్ల పల్లెలనుంచి వొచ్చే జనం ఆ రోడ్డు మీదుగా బజారు చేరుకుంటున్నారు.

కందకంవైపు రోడ్డు అంచునే వున్న పిట్టగోడపక్క కూర్చున్న ఒక వ్యక్తి తన ముందు ఒక మాసిన తువాలు గుడ్డ మడిచివేసి, దానిమీద మూడు పేకముక్కలు బోర్లించి వుంచేడు. అతను తన దృష్టిని క్షణక్షణానికీ రోడ్డంటుపోయే మనుష్యుల దిక్కు మారుస్తున్నాడు. అటు చూస్తేనే తన రెండు చేతులతోనూ మూడు పేకముక్కల్నీ అటూ యిటూ మారుస్తూ 'ఆబొమ్మెస్తేనీదీ, ఆ చుక్కొస్తే నాదీ కాయ్‌రాజా! కాయ్ అణాకి పేడా, రూపాయికి రెండూ, అయిదుకి పదీ - డబుల్సు - ఆ బొమ్మెస్తే నీదీ, అంటున్నాడు.

'ఈ ముక్కమీద కాస్తున్నా-అవు అలాగ!' అన్నాడొక వ్యక్తి ఎదురుగా నుంచొని.

'అసడం కాదోయ్! కాసి చూపించాలి. డబ్బు పెట్టుకడ్డ ఎంతకాస్తావో చూపాయా - పదా! అన్నాడు ఆటగాడు.

ఎదుటి మనిషి ఒక రూపాయి పేకముక్కమీద పెట్టి, చెయ్యి రూపాయికీ పేకముక్కకీ అన్చి వుంచి 'బొమ్మయితే ఎంత?' అన్నాడు.

'చెయ్యి తియ్యి. చెప్పేగదూ డబుల్సు అని. ఒక్క ఆటలోనే కూర్చుంటే ఎం? ముక్కలు గాలి సుడిమారంలా తిరగాలి తెలిసిందా. ఆ బొమ్మ తిప్పి తీసుకో రూపాయికి రెండూనూ-అచ్చుక్కొస్తే బొదిలెయ్యి. అంతే! ఒక చేఒక మాట' అన్నాడు ఆటగాడు ఖచ్చితంగా.

గాలికి చెట్లాడుతున్నాయి. ముక్క చటుక్కున తిరిగింది. బొమ్మ వచ్చింది ఆటగాడు నిజంగా నిజాయితీని ప్రకటిస్తూన్నట్టు మొహం పెట్టి 'అదిగో! అదీ ఛాన్సంటేకొట్టేసేవు-తీసుకో! అంటూ టేబులోంచి రెండు రూపాయలు తీసి, పదేం రూపాయికి కలిపి ఆ వ్యక్తికి అందించేడు. వాడు గర్వంతో మూడూ టేబులో పేసుకున్నాడు.

చుట్టూ చేరిన జనం పదిమందీ మగత నిద్రలో వున్నట్టు చూస్తూవున్నంతలో ఆ రూపాయలు రెండూ వెనక వెనకనుంచి తమాషాగా చేతులు మారి ఆటగాడి టేబు చేరుకున్నాయి.

మళ్ళీ పేకముక్కలు చెకచెక మారుతున్నాయి. తిరిగి ఆ వ్యక్తే రెండో ఆటలో రెండు రూపాయలు బాగా పేడు, వాడు తన మొహం అదో మాదిరిగా పెట్టేడు. ఆటగాడు తన మొహం యింతో మాదిరిగా పెట్టేడు.

మూడోసారి పేకముక్కలు చెకచెక తిరిగే సరికి రెండాటల్లోనూ రెండేసి రూపాయలు కొట్టేసినవ్యక్తి ఛస్‌మని మధ్యముక్కమీద రూపాయి పెట్టేడు 'తిప్పుకోరం!' అన్నాడు. ఆటగాడు తటపటాయిస్తున్నాడు. అంతా ఆశ్చర్యంగా చూస్తున్నారు. రూపాయి పెట్టిన వ్యక్తి ధీమాగా కూర్చుతొందర పెట్టున్నాడు. మళ్ళీ వాడికి ఛాన్సు కలిసి రావాలన్నది అంతా అనుకుంటున్నారు. యిద్దరి పేకముక్కల మీదున్నాయి. వాడు తిప్పకుంటున్నాడు - వీడుండమంటున్నాడు. వాళ్ళిద్దరి హడావిడీ మిగతా వాళ్ళలో ఏదో ఆశ రేకెత్తిస్తున్నది.

పందెం వేసినవాడు 'తిప్పు!' అని గట్టిగా వొక కేకవేసేడు. ఆటగాడు తిప్పకంత హడావిడీ చేసేడు.

వాడు ముక్కతిప్పడానికి సిద్ధంగా వున్న సమయంలో మూడేపులనుంచీ ఆతగా చూస్తూన్న ముగ్గురు పల్లెటూరి పడుచువాళ్లూ సిల్కుజాబ్బా టేబుల్లోంచి మూడు పదిరూపాయల కాగితాలుతీసి ధీమాగా రూపాయివున్న పేకముక్క మీదవేస్తూ 'యిందిమీద కాసేవండీ' అన్నారు.

'బాగా ఆలోచించుకొని కాయండి తొందరేంలేదు' అన్నాడు ఆటగాడు వాళ్ళ నిర్లక్ష్యాన్ని పరామర్శిస్తూ.

వాళ్లు ముగ్గురూ ఒక్కసారి ఒకరి మొహం లోనారు చూసుకొని - 'అంది మీదేనండీ!' అన్నారు ఒక్క గొంతులో.

అనుకోకుండానే తూర్పు దిక్కు నుంచి ఒక గాలి దుమార రేగి, రోడ్డు మీది దుమ్ముంతా ఎగరేసుకుంటూ బయల్దేరింది. ఆ దుమారం రయ్‌మని పోతూంటే ఆటగాడు పేకముక్క తిప్పడం, చుక్కలు తిరగడం, పల్లెటూరి మొహాలు తెల్లబడిపోవడం, మూడుపదులూ దుమారంతో కలిసి ఆటగాడి టేబులోకి వెళ్ళడం జరిగిపోయింది.

ఏం చెయ్యడం! అన్నట్టుగా పల్లెటూరి మొహాలు మిగతా మొహాలకైపుచూస్తుంటే ఆరోడ్డన్నుటపోతున్న పోలీసు జవాన్ని చూపిస్తు ఆటగాడి జట్టులో వాడొకడు 'అదుగో జవాన్తు నా డ్రా! కొట్లాతో సెయ్యగలడు. లెంగ్రా!' అనడంతో వీ ఆటగాడు ముక్కలు తీసి టేబులోపెట్టి, కిందపరిచిన గుడ్డ దులిపి పై మీద వేసుకొని లేచిపోయేడు. దుమారం దుమ్ము పడ్డకళ్లు దులుపుకుంటూ పల్లెటూరివాళ్ళు నడిచేరు.

అయిదు నిమిషాలు గడిచేయి. తిరిగి ఆటగాడు మరో పదిగజాలదూరంలో తయారయేడు. వాడు యథాప్రకారం గుడ్డ నేలని పరచి, పేకముక్కల్ని దానిమీద బోరుగా తిప్పుతూ 'కాయ్ రాజా! కాయ్ - అణాకి పేడా, రూపాయికి రెండు. ఆ బొమ్మెస్తే నీదీ- ఆ చుక్కలోవొస్తే నాదీ' అంటున్నాడు.

తిరిగి అక్కడ పైవాళ్ళలాంటివాళ్లు ముగ్గురు చేరేరు. ముక్క తిప్పడానికి వాడా హడావిడీ చేస్తున్నాడు ఆటగాడు. ఎదురుగా నుంచున్న ముగ్గురిలో ఒకడు ఒక ముక్కమీద చెయ్యి పేసి, 'రూపాయి కాసేసు - ముక్క తిప్పు' అన్నాడు.

'అసడం కాదోయ్' కాసి చూపించాలి. మన దగ్గిర మాట కింకోమాట లేదు బొమ్మ తిప్పుకో - రూపాయికి రెండు తీసుకో! జల్దీ జల్దీ - రెండే రెండాటలు. టైము అయిపోతుంది.' అన్నాడు ఆటగాడు.

'కాసానురూపాయి ముక్కతిప్పు' అన్నాడు చెయ్యిపేసినవ్యక్తి రూపాయి వెయ్యకుండానే.

'ఎందుకా చేతకానిమాట. కాసి చూపించాలి!' అన్నాడు ఆటగాడు.

'భాయ్! ఓరూపాయిసర్దు! అన్నాడు మొదటి వ్యక్తి రెండవవాడితో చటుక్కున రెండవవాడు టేబులోనుంచి ఒక రూపాయితీసి ముక్కమీద పెట్టాడు.

"తిప్పు" అన్నాడు. మొదటివాడు.

"ఒద్దుగుమీ!" అన్నాడు ఆటగాడు.

"ఒద్దూ లేదు గిద్దూ లేదు! తిప్పు" అన్నాడు మొదటివాడు.

"పావలా యిస్తా వొదిలేస్తావా? ప్రశ్నించేడు ఆటగాడు.

"ఆ పప్పుడకడు ముందు ముక్క తిప్పు" అన్నాడు ఆ వ్యక్తి స్థైర్యంగా.

చుట్టూచేరిన వాళ్ళంతా ఆశ్చర్యగా చూస్తున్నారు. ఆటగాడు ముక్క తిప్పేడు. బొమ్మ తిరిగింది.

'ఆదీ ఛాన్సు అంటే'ఆంటూ ఆటగాడు మొహం అదోలాపెట్టి, టేబులోంచి రెండు రూపాయలూతీసి వాడికిచ్చేడు. ఆ వ్యక్తి రూపాయల టేబులో వేసుకుంటూ 'ఎవడమీకున్నవోయ్!' అన్నాడు సిగరెట్టు కాగాపీలుస్తూ.

'అడుకున్నావు - గెల్చుకున్నావు అంటే! మా టెందుకు అనవు సరంగా దమ్ముంటే యింకా ఆడు.పట్టు కెళ్ళవోయ్ రూపాయికి రెండూ; మందకి రెండుమందబల్సూ' అంటూ ఆటగాడు పేకముక్కలు బోరుగా ఆటూ ఇటూ తిప్పుతున్నాడు. వాడు మధ్య మధ్య పేకముక్కల అంచులు తమాషాగా కుదుస్తున్నాడు. తిరిగి సరి చేస్తున్నాడు.

దారంట పోతున్నవాళ్లు ఒకడి వెనక ఒకడుగా పదినుంచి పోరేరు. ఆట జోరుగా సాగుతూంది. ఆటగాడు టేబులోంచి దొంతిగా వున్న రూపాయి కాగితాలు తీసి, లెక్క పెట్టుకుంటూ, మూ మూ లు గానే పాట పాడుతూ, నోట్లు టేబులో వేసుకున్నాడు. వాడు పేకముక్కల్ని చెకచెక తిప్పుతున్నాడు.

కాలేజి దిక్కు సైకిల్సు మీద పోతున్న యిద్దరు స్టూడెంట్లు తమాషాగా విడి చూసి దిగేరు. సైకిల్సు పట్టుకొనే వాళ్ళు జనం మధ్యనుంచి తలలు దూర్చి చూస్తున్నారు.

ఆటగాడు పేకముక్కల్ని నాలుగు సార్లు ఆటుయిటూ తిప్పేక యిద్దరు వ్యక్తులు రెండు రూపాయలు తీసి, రెండు ముక్కలమీద వేసేరు.

'కాయండి! తిప్పేస్తున్నా. ఆఖరి ఛాన్సు. బొమ్మ తిప్పుకొని తీసుకొండి ఒకటికి రెండూ, అంటూ ఆటగాడు తిరిగి తన టేబులోంచి నోట్లుతీసి లెక్క పెట్టుతున్నాడు. రెండు నిమిషాలాగి ఆటగాడు ముక్కలు తిప్పేడు. మధ్య ముక్క బొమ్మగా తిరిగింది, అంది మీద పందెం కాసిన వ్యక్తి రెండు రూపాయలందుకుతున్నాడు కిల్లీ బాగా నములుతూ.

'ఒక చేఛాన్సు. యివాల్టికి ఆటసరి. ఈసారి డ్రిబుల్స్. కాయరాజా! ఆ బొమ్మ తిప్పుకొని ఒకటికి మూడు తీసుకో! మాపే లాభంలేదు. కాయాలి - గెల్చుకోవాలి అయిపోయింది! ఒక్కటే ఆట' అంటూ ఆటగాడు పేకముక్కల్ని మెదుపులా ఆటూ ఇటూ మారుస్తున్నాడు.

మధ్యముక్క, కుడివైపు వున్న ముక్క కుడిచేత్తో తీసి ఎడంముక్క ఎడం చేత్తో పట్టుకొని ఆటగాడు చాలా చక్కెంగా సైకి కనిపించడానికి కుడిచేతిలోని పైముక్కలక్రింద పడినట్టువాగా కిందిముక్క మధ్యవేసేడు. పేక్కున్నప్పు బొమ్మా, చుక్కలూ స్పష్టంగా కనిపిస్తున్నవున్నాయి. పడ్డప్పుడు ఏముక్క ఎక్కడపడుతుందో స్పష్టంగా తెలిసిపోతున్నట్టుగా వేవుంది.

చుట్టూవున్నవాళ్లుచూస్తున్నారుబొమ్మ ముక్క ఎక్కడ పడిందో వాళ్లుస్పష్టంగానేచూసేరు.మధ్యపడ్డముక్కబొమ్మ ముక్క. నిశ్చయంగా అదే. ఎవళ్ళకీ సందేహం లేనేలేదు. అంతా టేబుల్లోకి చేతులుపోనిస్తున్నారు ధైర్యంగా హుషారుగా. తిరిగి ఏవేవో ఆలోచనలతో పుట్టిచేతులు టైటికొస్తున్నాయి. వాడు 'తిప్పేస్తున్నా-కాయాలిపోరం!' అనేసరికి తిరిగి చేతులు టేబుల్లోకి వెళుతున్నాయి.

మొదటి రెండు మూడు దఫాలు పందెం గెల్చుకున్న వ్యక్తి చటుక్కున ఒక రూపాయి తీసి, మధ్య ముక్క మీద వేస్తూ 'తిప్పు' అన్నాడు తొందరచేస్తూ.

'ఆగవోయ్! కాసేవాళ్ళని కాయనిస్తున్నాడు ఆటగాడు'.

అంతా ఆతృతగా చూస్తున్నారు.

'అబ్బాయ్! అర్థరూపాయిస్తా వొదిలేస్తావా!' అన్నాడు ఆటగాడు అధైర్యం ప్రకటిస్తూ.

'అబ్బే! అది కుదరదు. ముక్కతిప్పుముందు!' అని కట్టిం చేడు ఆ వ్యక్తి.

'తిప్పేస్తున్నా!' ఆటగాడు.

'తిప్పకురి!' ఆ వ్యక్తి.

సైకిల్సు పట్టుకొని నించున్న స్టూడెంట్లు యిద్దరూ టేబుల్లోంచిచెరో పదిరూపాయల కాగితంతీసి మధ్య ముక్కమీద వేసేరుధైర్యంగా.

'పందెంఎలా? అన్నాడు రూపాయి వ్యక్తి ఎన్నిసార్లు చెప్పాలి? చెప్పలేదూ 'ట్రిబుల్స్‌అని'అని అన్నాడుఆటగాడు గొప్ప భూచీతో కూడుకున్న ధీమా యిస్తున్నట్టుగా.

వెనుకనించున్న స్టూడెంటు రెండు సైకిళ్లూ కిలిపి పట్టుకొన్నా వెనుకనుంచున్న స్టూడెంటు చటుక్కున పేకముక్కలముందుకూర్చున్నాడు. పందెం అందుకోవడమే తరువాయి అన్నట్టుగా.

ఆటగాడు ఈసారి రెండో టేబులోంచి అయిదు రూపాయల కాగితాలు కొన్నితీసి, లెక్కపెట్టుకొని టేబులో వేసుకుంటూంటే కూర్చున్న స్టూడెంటు నించున్న స్టూడెంటుచేపు అదో మాదిరి ధైర్యంతో చూసేడు.

'తిప్పేస్తున్నా ఆఖరి ఛాన్సు. కాయండి కేరం ఎవరెవరు కాయదల్చుకున్నారో అంటూ ఆటగాడు ఒక్క నిమిషం అటూ యిటూ చూసేడు.

"తిప్పుకోరం!" అన్నాడు రూపాయి వేసిన వ్యక్తి ఛాలెంజు ముచ్చి ఛుచ్చి చూస్తూ.

గాలికి చక్కమన్న తురాయి చెట్టు అల్లల్లాడి పోతూంది. ఎఱ్ఱటి ఇగాలు పువ్వులూ నేల రాల్తున్నాయి. ముక్క తెగిరిపోకుండా ఆటగాడు వాటిమీద చెయ్యివుంచేడు.

ఒక్క నిమిషం గడిచింది. ఆటగాడు తుధ్య ముక్క తిప్పేడు. చుక్కలు తిరగబడ్డాయి. అందరికి మొహాలూ తెల్లబడిపోయేయి. ఆటగాడు గబగబ రెండు పదులూ ఒక రూపాయి కాసిన యిద్దరికీ యిరవైయొకటీ అమూంతం టేబులో వేసుకున్నాడు.

సైకిళ్లు తుర్రాళ్లిద్దరూ మొహాలు అదోమాదిరిగా పెట్టి చూస్తున్నంతలో వాళ్ళ స్నేహితులు లిద్దరు మరో రెండు సైకిళ్ళమీద ఆరోడ్డంటుపోతూ వీళ్ళని చూసి ఆగేరు. వాళ్ళని చూడగానే మొదట వాళ్లిద్దరి మొహాలూ మరీ తెల్లబడ్డాయి. కళ్లింటనీళ్లుతిరాకపడం ఒక్కటే తరువాయి.

ఆటగాడు పేకముక్కలు తీసి టేబులో వేసుకొని, కేరంగా గుడ్డ దులిపి పైన వేసుకుంటున్నాడు. కొత్తగా వచ్చిన సైకిళ్ళవాళ్ళిద్దరూ జరిగిన సంగతి తెలుసుకొని పాత వాళ్ళతో కలిసి నలుగురూ ఆటగాడిని డబాయించడానికి ముందుకి సర్దుకుంటున్నారు.

ఈసారి రెండోదిక్కునుంచి పెద్ద గాలిదుమారం రేగింది. గాలి సుడిలా తిరిగిపోతూంటే, రోడ్డుమీదిదుమ్ముంతా దానిలో లేచిపోతుంది.

ఆటగాడి జట్టుకి స్టూడెంట్లకీ మధ్య ఏ చిన్న గబుటా జరగడానికి సిద్ధంగా వున్న సమయంలో, ఆ దుమారం లోంచి పిల్ల దుమారంలా ఒక పోలీసు ఒచ్చిపడ్డాడు. అతనితో స్టూడెంట్లు ఏదో చెప్పబోతుంటే ఆయనూ వినిపించుకోకుండానే అతను ఆటగాడి మీద ఒక్క పుర్రుపు పురిమి 'కాస్కో! ఈసారి యిక్కడ కనిపించేవంటే చూడు ఏంజేస్తానో! పద స్టేషనికి' అంటూ వాడికి అర్థచంద్ర ప్రయోగంజేసి, కొట్టకపోయినా కొట్టినంత పనిచేస్తూ, వాడిని గెంటుకుంటూ నడిచెడు.

'కెవరని కొట్లాడ తోసేస్తాడు. అంతే కావాలి' అనుకున్నారు.అక్కడ నించొని చూస్తూన్న కొందరు.

గాలి దుమారానికి మొహాలనిండా పడ్డ దుమ్ము దులుపుకుంటూ స్టూడెంట్లు సైకిళ్ళెక్కేరు తెల్లమొహాలు వేసుకొని. మిగతావాళ్లు మొహాలు మాత్రం చూసుకుంటూ నడుస్తున్నారు.

ఆటగాడికి గెంటుకుంటూ పోలీసు వెళుతూనే వున్నాడు. వీధి చివర దుమారం తెరపెడక మరుగామసకగా వాళ్ళిద్దరిచేతులూబాకలుముడుచుకోడం,ఆ వెనక వాడటూ వీడటూ వెళ్ళటంచూసి అంతవరకూ అక్కడ నించున్న మనుష్యులు కొందరు ఎండకోసి ముక్కుమీద వేలేసుకున్నారు.

స్విట్జర్లాండులో 18 వేల అడుగుల ఎత్తున వెగర్ పర్వత శిఖరాన్ని శీతాకాలంలో మొదటి సారిగా ఉత్తర దిక్కునుంచి నలుగురు యువకులు అధిరోహించారు.

స్వాగతము

—'రోహిణి'—

ఉగాది ఉదయమిదె నిదుర లేవండి!
బాల బాలికలారా లేచి రండయ్య,!

1. "కొక్కొరోకో!" యని కోళ్ళు కూశాయి!
'కుహూ! కుహూ!' అంటూ కోయిలలు పలికె!
కిలకిలా పలుకుచూ చిలకల్లు కులుక
గోముగా కూశాయి గోరువంకల్లు!

2. తాతయ్య రాకతో సంతసంబొంది
చెంగున తువ్వాయి గంతులేసింది!
మెడలోని మువ్వల్లు సవ్వడించాయి!!
పరుగు పరుగునబోయె తన తల్లికడకు!!!

3. తెల తెల్లవారింది తెలివి రాలేదా?
దొంగ నిద్దుర మీరు నటియించరాదు!
గారాముతో మీరు మారాములేక
స్నానానికై లెండు తలదిండు వదలి!

4. పుల్లగా తీయగా ఊగాది పచ్చడి
అమ్మమ్మ వడ్డించు అరగించండి!
కొత్త బట్టలు గట్టి ఘనముగా మనము
తిరునాళ్ళకై బోయి తిరిగి వద్దాము!

5. పదిరెండుమాసములు పడిన మన శ్రమలు
మరచిపోయిన మనము మురిసిపోవుదము
"పాటుబడితే ఫలము!" మనకేమి లోటు!
ఊగాది నాటికే మన గాది నిండె!!

6. "ప్లవ" నామ వత్సరము అరుదెంచె నిదిగో!
"స్వాగతము నీ కిదే సుస్వాగతమ్ము!"
మెలగుచుంటిమి మేము ఐకమత్యముతో
మాలోన సెలకొలుపు శాంతి భద్రతలు!"

జెకోస్లావేకియా నాటకాలు

ఏ కాలంలోనైనా నాటక రంగం స్థితి ఆనాటి నాటకకర్తలు తీసుకొనే యితివృత్తాలపైనా, వాడ వ్రాసే నాటకాల కళా స్థాయిపైనా ఆధారపడి ఉంటుంది. ప్రజారంజకమైన ప్రాచీన నాటకాల ప్రదర్శన ముఖ్యమైన విషయమే. కాని ఆ యా కాలాల రచయితలు నాటక రంగానికి తమ తమ కాలాల్లో యే లాంటి విమర్శన అభరణాలను జేకూర్చారన్నది అంతకంటే ముఖ్యమైనవిషయం. జెకోస్లావాకియా నాటకరంగ పరిస్థితిని గురించి చర్చించేందుకు అక్టోబరు 8-18 తేదీలలో సమావేశమయ్యారు. నాటక రంగనటుల సంఘం, ప్రభుత్వ విద్యాశాఖ సమిష్టిగా యీ సమావేశాన్ని యేర్పాటుజేశాయి.

ఈ సమావేశం సందర్భంలో ఏ నాటకాలను ప్రదర్శించాలన్న విషయాన్ని నిర్ణయించటానికి ఒక ఉపసంఘం వేయబడింది. యీ సంవత్సరంలో వచ్చినన్ని నాటకాలు గత పది సంవత్సరాల్లో యే సంవత్సరంలోనూ రాలేదు. అందువల్ల ఉపసంఘం చాలా జాగ్రత్తగా పరిశీలించిన మీదట పన్నెండునాటకాలను యెంచింది.

ఈ నాటకాల ప్రదర్శనలో మూడు బందలఘంది నటీనటులు, నాటక ప్రయోక్తలు పాల్గొన్నారు. సోవియట్ దేశం, పోలెండు, జర్మన్ ప్రజాస్వామ్య పబ్లిక్, హంగేరీ, రుమేనియా, బల్గేరియా, జపాన్, హ్యూబాల నుండి సౌహార్ద ప్రతినిధులు వచ్చారు.

సమావేశంలో జరిగిన చర్చల ప్రధానాంశం యేమిటంటే చర్చల్లో పాల్గొన్న వారందరూ సోషలిస్టు నాటక రంగానికి సమిష్టికృషే ముఖ్యమనిపిస్తుందిచారు. జెకోస్లావాకియాలోని చెక్కు, స్లోవాక్ ప్రజల స్వభావాలు విభిన్నమైనవి. అవి వారి నాటకాల్లో ప్రస్ఫుటంగా ద్యోతకమవుతూ ఉంటాయి. అయినప్పటికీ వాటిలో సామవిశ్వమూవవుడు జరిగితే పోరాటం సమసాధానంగా ఉంటుంది.

పాశ్చాత్య నాటకాలతో పోల్చి చూచినట్లయితే జెకోస్లావాక్ నాటకాల విశిష్టత యేమిటో అర్థమవుతుంది ఒస్‌బర్న్, మిల్లర్, విలియమ్స్, సార్త్రే, అయనెస్కో, ఇలియట్, జాక్షిలిబిప్పల నాటకాల యితివృత్తాలు కేరయినా వాటన్నిటిలో మానవజాతి సమస్యా వస్తు కనపడుతుండేగాని మన వే మీ కాదు. ఆ నాటక కర్తలు తమ సమాజంలోని పతనావస్థను చిత్రించుతున్నారేగాని, ఆ స్థితినుండి విముక్తి పడేమార్గాన్ని చూపజేక పోతున్నారు.

కాని జెకోస్లావాక్ నాటక కర్తల దృక్పథం కేరయినది. వారు పాతసమాజాన్ని మార్చటానికి జరిగే పోరాటాన్నీ, ఆ పోరాటంలో ఉద్భవిస్తున్న నూతన మానవుణ్ణీ తమ నాటకాల్లో చిత్రిస్తారు.

ఉదాహరణకు, "భావయుగ పద్మవ్యూహం" అనే ఫ్రాంక్సెక్ పాబ్లిస్కెక్ నాటకాన్ని తీసుకొందాం. "మానవుడు తనతోటి మానవులతో కలిసి జీవిస్తున్నాడు. కాబట్టి అతనిజీవితానికీ, సమాజ ప్రయోజనాలకూ సమన్వయం తప్పదనాలి. ప్రేమ అన్నదికూడా అలానే ఉండాలి." అన్నదే ఈ నాటకంలోని సందేశం.

ఈ నాటకంలో తల్లి తన యితర బాధ్యత లన్నింటినీ మరిచి పోయి అమెరికన్ గూఢచారి అయిన కుమారుని ప్రేమిస్తూ నేరుంటుంది. అయినా చివరికి తన తప్పును గ్రహిస్తుంది.

కొత్త సంబంధాలు

వాస్తవికతకూ, సత్యానికీ గల భేదం యేమిటన్న చర్చ వచ్చినప్పుడు ఫ్రాల్ లిస్చెక్ యిలా అన్నారు: "ఇది చాలా క్లిష్టమయిన సమస్య. సత్యం అంటే యేమిటి? నాటకంలో పరిస్థితులను ఉన్నవి ఉన్నట్టుగా వాస్తవికంగా చిత్రించటమేగాక జీవిత సత్యాన్ని కూడా ద్యోతకమయ్యేట్టు చేయాలి.

కొత్తగా నాటకరంగంలో ప్రవేశించిన ఫ్లాన్‌జోజ్ బ్లెచా "కేయి అడుగులు" అన్న నాటకాన్ని వ్రాశాడు. ఈ నాటకరచయిత యుద్ధకాలాన్నంతటినీ కాన్‌సంట్రేషన్ క్యాంపులోనే గడిపాడు. వికలాంగుడై పోయాడు. ఆ విషయాలన్నిటినీ తన నాటకంలో కండ్లకు కట్టినట్లు చూపించాడు. చర్చల సందర్భంలో అతడు యిలా అన్నాడు.

"ఎప్పుడూ నేను ఒక విషయాన్ని గురించి ఆలోచిస్తూ ఉంటాను. ప్రజలు పనిని ఇతర జీవితంనుండి విడదీసి చూస్తుంటారు. కొందరికి పనంటేనే కిట్టదు. కొందరు తప్పనిసరిగాఖట్టి పని చేస్తూ కుమిలిపోతూంటారు, కానీ నిజమైన మానవుడు భవిష్యత్ సమాజానికి తాను త్యాగం చేస్తున్నట్టుగా స్వప్నలో ఆనందాన్ని చూడాలి"

మానవుడు తన చుట్టూ చూచుకొన్నట్లయితే, అనేక విషయాలు ఉండవలసినరీతిగా లేవని తెలుసుకొంటాడు. ఈ విషయాన్నే ప్రతిస్లావ్ బ్రాజెక్ "మితిమీరిన క్రిస్టమస్ పండుగ" అన్న తన నాటకంలో వ్యంగ్యంగా చిత్రించాడు. వ్యంగ్య నాటకాలను గురించి మాట్లాడుతూ యీరచయిత, పాశ్చాత్య దేశాల వ్యంగ్య రచనలకూ, సోషలిస్టుదేశాల్లోని వ్యంగ్య రచనలకూ చాలా తేడా ఉన్నదన్నారు. సోషలిస్టుదేశాల వ్యంగ్య రచనల్లో "నిర్మాణాత్మకమైన దృక్పథం ఉంటుంది.

జోసెఫ్ తొపోలా అనే ఒక యువ రచయిత "వాళ్ళ రోజులు" అనే నాటకాన్ని వ్రాశాడు. ఈ నాటకంలో నూతన సైనిక విలువను గురించి చర్చ జరిగింది. "నేను రెండురకాల మనుష్యులను ఒకరిప్రక్కనుకొని ఉంచి వారి ఘర్షణను చిత్రించటానికి ప్రయత్నించాను.పనిలో ఆసక్తినిచూపుతూ, బాధ్యతలను గుర్తించేవాడు ఒకరకం. రెండవరకం పట్టి పంచకులు. అనగా వారిలో మానవుల్లో ఉండవలసినసహజ లక్షణాలే లోపిస్తున్నాయన్నమాట."

ఎస్. ఎక్స్. కుల్దా అనే ఒక విమర్శకుడు యీ విధంగా అన్నాడు: వాస్తవికంగా విషయాలను చిత్రిస్తూ, మహోదాత్త లక్ష్యాలకు ప్రోద్బలం కల్పించే నాటకాలు వచ్చినప్పుడే నాటక రంగం అభివృద్ధి కాగలుగుతుంది.

ఈ లక్ష్యాన్నే ముందుంచుకొని జెక్, స్లోవాక్ నాటక రచయితలు ముందడుగు వేస్తున్నారు. మారిన నాటక రూపాల కోసం అన్వేషిస్తున్నారు.

హిందీచిత్రం: "జిస్ దేశ్ మేఁ గంగా బహతీ హై"లో పద్మిని

చిన్నారిలోకం

అయిదురాళ్లు

—కమల్ చంద్ర

ఎప్పుడో అనాదినాటిమాట! అవి ప్రపంచంలోని జీవరాసులన్నీ అన్నదమ్ములా కలిసిమెలిసి జీవించే రోజులు. ఆరోజులలో ఆస్ట్రేలియాలో ఒక తెగకు ప్రేరు పొత్రుడైన నాయకుడుండేవాడు. అప్పుడు తెగలన్నీ ఒక చోట ఉండక ఎప్పుడూ ఒక చోటనుంచి యింకోచోటికి పోతూ ఉండేవారు. ఒకసారి ఆ తెగవారు నీరు పుష్కలంగా లభ్యమయ్యే ప్రాంతానికని బయలుదేరారు. వెళ్ళి వెళ్ళి వాళ్ళు ఎంతదూరం వెళ్ళినా నీరు లభ్యంకాలేదు. అప్పుడు ఆ తెగ నాయకుడు ఒక తాబేలు దగ్గరకువెళ్లి సలహా అడిగాడు. మరి తాబేలు ఎక్కువగా నీటిలో ఉంటుందికదూ! అందుకని దానికి నీరు ఎటువెళ్లితే దొరుకుతుందో తెలుసు. అప్పుడు ఆ తెగ నాయకుడు అడగగానే తాబేలు "మీరంతా నా వెంట రండి నేను సముద్రం దగ్గరకు తీసుకు వెళతా"నంది. సరేనని వాళ్ళు తాబేలు వెంబడి బయలుదేరారు. అలా రోజుల తరబడీ నడిచారు. అసలే తాబేలు ఎంతవేగంగా నడుస్తుందో తెలుసుగా! పైగా ఆ తాబేలు ముసలిది. దాంతో రోజురోజుకి నడకవేగం యింకా తగ్గిపోయింది. దాంతో యింక లాభంలేదని తాబేలని "మాకు దారిచెబితే మేము త్వరగా చేరుకుంటామని" అడిగారు.

అప్పుడు తాబేలు సరేనని గ్రద్దను పిలిచి వాళ్ళను సముద్రం దగ్గరకు చేర్చమంది. మరి గ్రద్ద చాలా ఎత్తు ఎగరగలదు కదూ! అందువల్ల అది బాగా పైకివెళ్ళి సముద్రం ఎటువైపో చూచి దారి చెప్పేది. కాని పాపం వీళ్ళు దానితో సమంగా నడవలేక పోయేవారు. దాంతో మళ్ళీ గ్రద్దను అడిగారు "మాకు దారి చూపించు (మిగతా 8 వ పేజీ)

ఈ నాటకంలో తల్లి తన యితర బాధ్యత లన్నింటినీ మరిచి పోయి అమెరికన్ గూఢచారి అయిన కుమారుని ప్రేమిస్తూ నేరుంటుంది. అయినా చివరికి తన తప్పును గ్రహిస్తుంది.

కొత్త సంబంధాలు

వాస్తవికతకూ, సత్యానికీ గల భేదం యేమిటన్న చర్చ వచ్చినప్పుడు ఫ్రాల్ లిస్చెక్ యిలా అన్నారు: "ఇది చాలా క్లిష్టమయిన సమస్య. సత్యం అంటే యేమిటి? నాటకంలో పరిస్థితులను ఉన్నవి ఉన్నట్టుగా వాస్తవికంగా చిత్రించటమేగాక జీవిత సత్యాన్ని కూడా ద్యోతకమయ్యేట్టు చేయాలి.

కొత్తగా నాటకరంగంలో ప్రవేశించిన ఫ్లాన్‌జోజ్ బ్లెచా "కేయి అడుగులు" అన్న నాటకాన్ని వ్రాశాడు. ఈ నాటకరచయిత యుద్ధకాలాన్నంతటినీ కాన్‌సంట్రేషన్ క్యాంపులోనే గడిపాడు. వికలాంగుడై పోయాడు. ఆ విషయాలన్నిటినీ తన నాటకంలో కండ్లకు కట్టినట్లు చూపించాడు. చర్చల సందర్భంలో అతడు యిలా అన్నాడు.

"ఎప్పుడూ నేను ఒక విషయాన్ని గురించి ఆలోచిస్తూ ఉంటాను. ప్రజలు పనిని ఇతర జీవితంనుండి విడదీసి చూస్తుంటారు. కొందరికి పనంటేనే కిట్టదు. కొందరు తప్పనిసరిగాఖట్టి పని చేస్తూ కుమిలిపోతూంటారు, కానీ నిజమైన మానవుడు భవిష్యత్ సమాజానికి తాను త్యాగం చేస్తున్నట్టుగా స్వప్నలో ఆనందాన్ని చూడాలి"

మానవుడు తన చుట్టూ చూచుకొన్నట్లయితే, అనేక విషయాలు ఉండవలసినరీతిగా లేవని తెలుసుకొంటాడు. ఈ విషయాన్నే ప్రతిస్లావ్ బ్రాజెక్ "మితిమీరిన క్రిస్టమస్ పండుగ" అన్న తన నాటకంలో వ్యంగ్యంగా చిత్రించాడు. వ్యంగ్య నాటకాలను గురించి మాట్లాడుతూ యీరచయిత, పాశ్చాత్య దేశాల వ్యంగ్య రచనలకూ, సోషలిస్టుదేశాల్లోని వ్యంగ్య రచనలకూ చాలా తేడా ఉన్నదన్నారు. సోషలిస్టుదేశాల వ్యంగ్య రచనల్లో "నిర్మాణాత్మకమైన దృక్పథం ఉంటుంది.

జోసెఫ్ తొపోలా అనే ఒక యువ రచయిత "వాళ్ళ రోజులు" అనే నాటకాన్ని వ్రాశాడు. ఈ నాటకంలో నూతన సైనిక విలువను గురించి చర్చ జరిగింది. "నేను రెండురకాల మనుష్యులను ఒకరిప్రక్కనుకొని ఉంచి వారి ఘర్షణను చిత్రించటానికి ప్రయత్నించాను.పనిలో ఆసక్తినిచూపుతూ, బాధ్యతలను గుర్తించేవాడు ఒకరకం. రెండవరకం పట్టి పంచకులు. అనగా వారిలో మానవుల్లో ఉండవలసినసహజ లక్షణాలే లోపిస్తున్నాయన్నమాట."

ఎస్. ఎక్స్. కుల్దా అనే ఒక విమర్శకుడు యీ విధంగా అన్నాడు: వాస్తవికంగా విషయాలను చిత్రిస్తూ, మహోదాత్త లక్ష్యాలకు ప్రోద్బలం కల్పించే నాటకాలు వచ్చినప్పుడే నాటక రంగం అభివృద్ధి కాగలుగుతుంది.

ఈ లక్ష్యాన్నే ముందుంచుకొని జెక్, స్లోవాక్ నాటక రచయితలు ముందడుగు వేస్తున్నారు. మారిన నాటక రూపాల కోసం అన్